దసరా వేడుకకు సర్వం సిద్ధం

నిర్మల్, న్యూస్‌టుడే: దసరా వేడుకకు జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయం ముస్తాబైంది. నవరాత్రి ఉత్సవాల ముగింపు రోజైన శనివారం ఈ ఉత్సవం జరగనుంది. పట్టణంతోపాటు పరిసర గ్రామాల నుంచి వచ్చే భక్తులు మహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. మున్సిపల్, విశ్వహిందూ పరిషత్, బంగల్‌పేట్ ఆంజనేయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. దారిపొడవునా వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఆలయంలో కొలువుదీరిన అమ్మవారి దర్శనానికి వెళ్లేందుకు ప్రత్యేకంగా బారికేడ్లు నిర్మించారు. సాయంత్రం నిర్వహించే శమీ పూజ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరుకానున్నారు. రావణాసురుడి


నిర్మల్: రావణాసురుడి ప్రతిమను తయారు చేస్తున్న నిర్వాహకులు

ప్రతిమ వధకు ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ కొడుకల శ్రీకాంత్ తెలిపారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల(రాం లీలా)మైదానంలో దసరా పండగ ఉత్సవాల ఏర్పాట్లను మున్సిపల్ ఛైర్మన్ చిన్నం సత్యం, హిందూ ఉత్సవ సమితి నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రావణాసురుడిని దహనానికి బారికేడ్లతో ఏర్పాట్లు చేయించారు. నాయకులు, హిందూ ఉత్సవకమిటీ నాయకులు అల్లాడి వెంకటేశ్వర్లు, మంత్రరాజం సురేష్, రాజశేఖర్, దేవేందర్, లక్ష్మణ్, రాజేందర్, రాజు, గంగాధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిధులు వెనక్కి వచ్చే వరకు పోరాడుతాం

ముథోల్(బాసర): బాసర ఆలయ అభివృద్ధికి గత ప్రభుత్వం ఇచ్చిన నిధులు వెనక్కి వచ్చే వరకు పోరాటం చేస్తామని భారాస నాయకులు పేర్కొన్నారు. నిధులు వెనక్కి రప్పించేలా ఆలయ పక్షాన చొరవ చూపాలని దేవస్థానం ఏఈఓ సుదర్శనగౌడ్‌కు శుక్రవారం భారాస నాయకులు నర్సింగ్‌రావు, కొర్వ శ్యాం వినతి పత్రం అందజేశారు.



స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి


సిర్గాపూర్‌లో కోళ్లఫామ్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అధికారులు

దిలావర్‌పూర్, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువత కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమాన్ని(పీఎంఈజీఎస్) సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలని జిల్లా అదనపు పాలనాధికారి ఫైజాన్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మండలంలోని సిర్గాపూర్ గ్రామంలో పీఎంఈజీఎస్ పథకంలో భాగంగా రూ.20 లక్షల రుణం, 35 శాతం రాయితీతో ఏర్పాటు చేసిన కోళ్లఫామ్‌ను పరిశీలించారు. దాని యజమాని ప్రవీణ్‌ను అభినందించారు. పల్లె, పట్టణాల్లో యువతకు రుణం అందించి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించమే ఈ పథకం ఉద్దేశమన్నారు.

సోయా పంటకు మద్దతు దక్కేనా..!


న్యూస్‌టుడే, కుంటాల:

పత్తి పంట సాగుతో రైతులు పెట్టుబడి ఖర్చులు పెట్టి తీవ్రంగా నష్టపోయారు. మూసధోరణి పద్ధతులను వీడి ప్రత్యామ్నాయ పంటగా సోయా పంట సాగుపై దృష్టి సారించారు. భారీ వర్షాలు, తెగుళ్ల బెడద ఇలా అనేక కష్టనష్టాలకోర్చి పంట పండించారు. ప్రస్తుతం కోత దశలో ఉండగా నూర్పిడి పనులు ముమ్మరమయ్యాయి. పంట ఉత్పత్తులు కల్లాలకు చేరుతున్నాయి.


పెంచికల్‌పాడ్‌లో కల్లాల్లో పేరుకుపోయిన సోయా పంట నిల్వలు

క్లస్టర్ల వారీగా ఏర్పాటు చేస్తే..


సోయా పంట ఆశాజనకంగా ఉండటంతో ఎకరానికి 8 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడులు వస్తున్నాయి. ప్రభుత్వం జిల్లాలోని సారంగాపూర్, ముథోల్, తానూరు, భైంసా, కుభీరు మండలాల్లో ఒక్కోటి చొప్పున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. గ్రామాల్లో ఇసుకరాసులను తలపించేలా దిగుబడులు ఉన్నాయి. వీటిని ఆయా కేంద్రాలకు తరలించాలంటే రవాణా తడిసి మోపెడవుతుందని రైతులు వాపోతున్నారు. జిల్లాలో 72 వ్యవసాయ క్లస్టర్లు ఉన్నాయి. ప్రాధాన్య క్రమంలో అక్కడక్కడ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే మేలు చేకూరుతుంది. ఉన్నతాధికారులు ఆ దిశగా చర్యలు చేపడితే రైతులకు రూ.4892 మద్దతు ధరతో లాభాల పంట పండుతుంది.



బహిరంగ విపణితో నష్టం

ప్రభుత్వ గిట్టుబాటు ధరతో పోల్చుకుంటే విపణిలో నాణ్యతను బట్టి రూ.4200-రూ.4400 వరకు మాత్రమే ధర పలుకుతుంది. వాతావరణ మార్పులతో ధరలో కోతలు విధిస్తున్నారు. 50 కిలోల బస్తాకు తేమ, తరుగు పేరుతో కిలో నుంచి రెండు కిలోలు అదనంగా తూకం వేస్తున్నారు. ఇలా వ్యాపారికి గిట్టుబాటు అయ్యేలా కొనుగోళ్లు చేపడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. క్వింటాకు సుమారుగా రూ.600-రూ.800 వరకు నష్టపోతున్నారు. సరిపడా కొనుగోలు కేంద్రాలు లేక సకాలంలో పంటను అమ్ముకోలేని పరిస్థితులు నెలకొన్నాయి. 10-12 శాతం తేమ ఉంటేనే కొనుగోలు ముందుకు సాగుతున్నాయి. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆ కష్టాలు వర్ణనాతీతం. పలువురు కర్షకులు కల్లాల్లో కష్టాలను అధిగమించేందుకు నష్టమైనా తప్పనిసరిగా వ్యాపారులకు విక్రయిస్తున్నారు.

రైతుల అవస్థలు తీర్చాలి



ఎనిమిది ఎకరాల్లో సోయా పంట సాగు చేశా. వంద క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. మార్కెట్‌లో అమ్ముకుంటే రూ.50 వేలకు పైగా నష్టపోతా. 20 కిలోమీటర్ల దూరంలోని మాటేగాం కొనుగోలు కేంద్రానికి తరలించి విక్రయిస్తే అంతే ఖర్చు అవుతుంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో సకాలంలో తూకం వేస్తారనే భరోసా ఉండదు. ప్రభుత్వం రైతుల ఇబ్బందులను గుర్తించి పరిష్కరించాలి.
- హావర్గా ముత్యం, రైతు పెంచికల్‌పాడ్

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోండి


సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

సారంగాపూర్, న్యూస్‌టుడే : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సారంగాపూర్ మార్కెట్ యార్డులో కౌట్ల(బి) సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. దళారులకు విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వ కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. కేంద్రాల్లో అనవసరంగా అన్నదాతలను కొనుగోలు దారులు ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు అయిర నారాయణరెడ్డి, సీఈవో మహ్మద్ సలీమ్, భాజపా మండలాధ్యక్షుడు కరిపె విలాస్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కలవరపాటు

● యూబిట్ కాయిన్ వ్యవహారంపై ఈడీ దృష్టి



నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: పోలీసుల అరెస్టు.. బెయిలు కోసం మొదట విఫలయత్నం.. ఆ తర్వాత హైకోర్టులో బెయిల్ మంజూరు.. దీంతో ఆన్‌లైన్ పెట్టుబడి వ్యవహారం నిబంధనలకు ఏమాత్రం విరుద్ధం కాదని సభ్యుల్లో బలపడిన నమ్మకం.. ఇక నమోదైన కేసు కొట్టివేయడం తప్పదనే భావన.. వెరసి ఎప్పట్లానే సభ్యులను చేర్పించే ప్రయత్నం మొదలు.. స్థూలంగా ఇదీ జిల్లాలో సంచలనం సృష్టించిన యూబిట్ కాయిన్ కేసు పూర్వాపరాలు. అరెస్టు అయిన వారికి బెయిల్ రావడంతో కేసు నీరుగారిందని చాలా మంది అనుకున్నారు. అయితే.. అనుకోనిరీతిలో ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) ఈ వ్యవహారంపై దృష్టిసారించి, కేసు, ఇతరత్రా లావాదేవీల వివరాలు కోరుతూ జిల్లా పోలీసులకు లేఖ రాయడంతో మళ్లీ కలవరపాటు మొదలైంది.

మనీలాండరింగ్ జరిగిందనే అనుమానం..

ఆన్‌లైన్ వేదికగా మనం పెట్టిన పెట్టుబడికి వడ్డీ లభిస్తుందని, ఇందుకోసం గొలుసు విధానంలో సభ్యులను చేర్పించాలని తద్వారా అదనంగా ఆదాయం సమకూరుతుందని ప్రచారం నిర్వహించారు. మొదట్లో ప్రభుత్వ ఉద్యోగులే ఇందులో ప్రధాన సూత్రధారులుగా ఉండటంతో చాలామంది సులభంగా వీరిని నమ్మి పెట్టుబడులు పెట్టారు. ఈ విషయమై జిల్లా పోలీసులు కేసు నమోదుచేసి మొదట అయిదుగురు కీలక సభ్యులను, కొద్దిరోజుల అనంతరం మరో ముగ్గురిని రిమాండ్‌కు తరలించారు. ఇందులో ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉండటం గమనార్హం. అయితే ఈ వ్యవహారంలో వీరు పెట్టిన పెట్టుబడులు ఎక్కడకు వెళ్లాయనే విషయంలో లోతైన దర్యాప్తు చేపట్టారు. నకిలీ యాప్ ఆధారంగా పెట్టిన పెట్టుబడి, వాటికి వడ్డీ జమవుతున్నట్లు సూచిస్తూ సభ్యులను మోసగించే ప్రయత్నం చేశారనే ఆరోపణలున్నాయి. ఇలా నిర్మల్ జిల్లా పరిధిలోనే సుమారు రూ.50 కోట్లకు పైగా వసూలుచేసినట్లు తెలుస్తోంది. మనీలాండరింగ్ జరిగిందన్న కారణంతోనే ఈడీ ఈ ఘటనపై దృష్టిసారించింది. మొత్తం డబ్బంతా ఎక్కడకు చేరింది, అసలు సూత్రధారులెవరు అనే కోణంలో విచారణ చేపట్టనున్నారు.

స్థానికంగా కలకలం..

జిల్లా పరిధిలో సుమారు 1,500 మంది సభ్యులు ఈ వ్యవహారంలో సభ్యులుగా ఉన్నట్లు సమాచారం. నిన్నటివరకు తాము పెట్టిన పెట్టుబడులు బాగానే ఉన్నాయి, ఆదాయం వస్తుంది, కేసుల నమోదుతో ఎలాంటి భయం అక్కర్లేదు అనే ధీమాతో ఉన్న సభ్యుల్లో కలకలం మొదలైంది. ఏకంగా ఈడీ దీనిపై దృష్టిసారించిన విషయం తెలిసి గతుక్కుమంటున్నారు. ఈడీ రంగంలోకి దిగడం చూసి కేసు తీవ్రత పెద్దదని, మున్ముందు ఎలాంటి చిక్కులు ఏర్పడుతాయో, చట్టపరంగా ఎలాంటి సమస్యలు ఎదుర్కొనాల్సి వస్తుందోనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. మరోపక్క జిల్లా పోలీసులు ఏమాత్రం తొందరపాటు లేకుండా చాపకిందనీరులా తమ విచారణ కొనసాగిస్తున్నారు. సూత్రధారులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.

పునరావాస గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం


కడెం: మైసంపేటలో మొక్కనాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

కడెం, న్యూస్‌టుడే: ఇటీవల అటవీశాఖ ఆధ్వర్యంలో పునరావాసం పొందిన మైసంపేట, రాంపూర్ గ్రామాల ఆదివాసీల సమస్యలు తీరేలా అన్నివిధాలా అభివృద్ధికి సహకరిస్తామని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం పాతమద్దిపడిగ శివారులోని పునరావాస గ్రామాన్ని ఆయన సందర్శించి గిరిజనులతో సమావేశమయ్యారు. గిరిజనులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఒక్కొక్కటిగా అన్ని తీరుస్తామని, సాగు భూమిని సైతం చదునుచేయించి త్వరలోనే అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. లింగాపూర్‌లో దుర్గాదేవిని దర్శించుకుని పూజలు చేశారు. సారంగాపూర్‌లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. నాయకులు సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, చంద్రశేఖర్, ఇందూర్, వెంకటేష్, లచ్చన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా సీఎం సహాయ నిధి


నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలతో చికిత్స పొంది ఆర్థిక భారమై దరఖాస్తులు చేసుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, మున్సిపల్ ఛైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. శుక్రవారమిక్కడ నిర్వహించిన కార్యక్రమంలో పట్టణం, సారంగాపూర్, లక్ష్మణచాంద, సోన్, మామడ మండలాలకు చెందిన 38 మంది లబ్ధిదారులకు మంజూరైన మొత్తం రూ.20 లక్షల చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు.

☛ నిర్మల్, సారంగాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్లుగా ఇటీవల ప్రభుత్వం నియమించిన భీంరెడ్డి, అబ్దుల్ ఆదిని డీసీసీ అధ్యక్షుడు, పుర ఛైర్మన్, కాంగ్రెస్ నాయకులు సన్మానించారు.





























దసరా.. ఎగరేయాలి గెలుపు బావుటా..

● నేడు విజయదశమి

పాండవులు కౌరవులపై, శ్రీరాముడు రావణుడిపై, అమ్మవారు రాక్షసులపై విజయం సాధించిన సందర్భంగా విజయదశమి పండగను జరుపుకొంటుంటాం. ఈ పండగ విజయానికి ప్రతీక.. ప్రతిఒక్కరూ తాము నిర్దేశించుకున్న లక్ష్యంకోసం అహర్నిశలు శ్రమిస్తూ... కొత్త ఉత్సాహంతో ముందుకు సాగితే విజయం మనదే అవుతుంది. జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగా వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు వివిధ ఉద్యోగ పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏర్పరచుకున్న లక్ష్యం వైపు ఈ రోజు నుంచే అడుగులు వేసి విజయతీరాలకు చేరుకోవాలి. యువత, మహిళలు, విద్యార్థులు ఇలా ప్రతి ఒక్కరూ తాము కన్న కలలను సాకారం చేసుకునేందుకు ముందుకు సాగాలి.



ఆర్థిక సాధికారత దిశగా..

ఉమ్మడి జిల్లాలో గ్రామైక్య సంఘాలు: 1,926

స్వయం సహాయక సంఘాలు: 41,998

సభ్యులు: 4.25 లక్షలు

దండేపల్లి, న్యూస్‌టుడే: మహిళలు ఆర్థిక సాధికారత సాధించిననాడే ఆ కుటుంబాలు మరింత అభివృద్ధి చెందుతాయి. గ్రామీణ పేదరిక నిర్మూలన పథకంలో ఇందిరా మహిళా శక్తి, బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం సహాయక మహిళలకు ప్రభుత్వం రుణాలు అందిస్తోంది. దీంతో పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తూ ఆదాయం పొందుతూ సంఘాలను పటిష్ఠం చేసుకుంటున్నారు. కుటుంబ పరిశ్రమలు, సాంకేతిక పరంగా కంప్యూటర్, ఎంబ్రాయిడరీ, బ్యూటీషియన్ తదితర రంగాల్లో ప్రభుత్వం శిక్షణ ఇస్తోంది. వీటిని సద్వినియోగం చేసుకుని మరింత ముందుకు సాగాలి...



విద్యార్థీ విజయోస్తు..

విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ ఏడాది నుంచి పదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమం గురుకులాలు, ఇలా ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నారు. మార్చి నుంచి ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలి.

ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు: 126

విద్యార్థులు: 46,000

పాఠశాలలు: 4,779

విద్యార్థులు: 4.80లక్షలు



కలలు కని.. సాకారం చేసుకుని

ఉపాధ్యాయులు కావాలని కలలు కన్నారు. సంవత్సరాల తరబడి సాధన చేశారు. కలలు సాకారం చేసుకున్నారు. అనుకున్నది సాధించారు. త్వరలోనే బడుల్లో చేరి పాఠాలు బోధించనున్నారు. ఇటీవల జరిగిన డీఎస్సీ ఫలితాల్లో ఉమ్మడి జిల్లా నుంచి స్కూల్ అసిస్టెంట్లు, భాషోపాధ్యాయులు, ఎస్జీటీలుగా వందలాది మంది ఎంపికై నియామక పత్రాలు తీసుకున్నారు. వీరంతా రాత్రనక, పగలనక, ఇళ్లలో, గ్రంథాలయాల్లో, శిక్షణ కేంద్రాల్లో సాధన చేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని అభ్యర్థులు మరింత ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో ముందుకు సాగి కొలువులు సాధించాలి..



ఆదిలాబాద్ జిల్లాలో ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థుల్లో కొందరు..

డీఎస్సీలో కొలువుల ఇలా..

భర్తీ చేయనున్న పోస్టులు (అన్ని కేడర్లలో)

ఆదిలాబాద్: 266

కుమురంభీం: 270

మంచిర్యాల: 288

నిర్మల్: 278

గురిపెడితే గ్రూప్ విజేతవే..



ఆదిలాబాద్ బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ తీసుకుంటున్న ఉద్యోగార్థులు

ఈ నెల 21 నుంచి మొదలు డిసెంబరు వరకు గ్రూప్-1, గ్రూప్-3, గ్రూప్-2 పరీక్షలు జరగనున్నాయి. ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సమయం సద్వినియోగం చేసుకుంటే సాధన చేస్తే సర్కారు కొలువు సాధించవచ్చు. ఆ దిశగా ముందుకు సాగాల్సిన అవసరముంది. రాష్ట్రవ్యాప్తంగా 563 గ్రూప్-1 ఉద్యోగాలకు గతంలోనే ప్రిలిమ్స్ పరీక్షలు పూర్తయి ఫలితాలు రావడంతో ఈ నెల 21 నుంచి మెయిన్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉమ్మడి జిల్లాలో 18,213 మంది అభ్యర్థులు ప్రిలిమ్స్ పరీక్షలు రాయగా 10 వేల మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. దీంతోపాటు ఇప్పటికే గ్రూప్-2లో రాష్ట్రవ్యాప్తంగా 783 పోస్టులు ఉండగా ఉమ్మడి జిల్లాలో 26 వేల మంది పరీక్ష రాసేందుకు సాధన చేస్తున్నారు. ఈ ఏడాది డిసెంబరు 15 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. గ్రూప్- 3 పోస్టులకు ఈ ఏడాది నవంబరు 15, 16 తేదీల్లో పరీక్షలు జరగనుండగా జిల్లా నుంచి 14 వేల మంది పరీక్ష రాయనున్నారు. ఇవే కాకుండా నేవీ, ఆర్మీ, రైల్వే, బ్యాంకు ఉద్యోగాలకు డిసెంబరులోగా పరీక్షలు జరగనున్నాయి.

మొక్కవోని దీక్షతో..



ఈమె పేరు మామిడాల వనిత. మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి గ్రామం. పేద కుటుంబం. భర్త జనార్దన్ ప్రైవేటు ఉద్యోగి. ఈమెకు రెండేళ్ల బాబు ఉన్నాడు. ఉద్యోగ సాధనే లక్ష్యంగా ఒక వైపు బాబును చూసుకుంటూనే మరో వైపు ఆత్మవిశ్వాసంతో కృషి చేసింది.. ఏడాది నుంచి ఇంటి వద్దనే కష్టపడుతూ డీఎస్సీలో 47వ ర్యాంకుతో కొలువు సాధించింది..

డిజీలాకర్.. ధ్రువపత్రాలు భద్రం..

చెన్నూరు గ్రామీణం, న్యూస్‌టుడే:

ఉద్యోగాలు, ప్రవేశాలకు వివిధ ధ్రువపత్రాలు తప్పనిసరి. ఆ సమయంలో హడావుడిలో ఏదో ఒకటి మరచిపోతుంటాం. వెనక్కి వెళ్లలేక అధికారులను బతిమాలుకుంటారు. వారు అనుమతి ఇవ్వకపోతే అవకాశం చేజారుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు అందుబాటులోకి వచ్చిన డిజిటల్ వ్యవస్థ దోహదపడుతుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సురక్షిత డిజీలాకర్ యాప్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. పాస్‌పోర్టు దరఖాస్తులకు డీజీ లాకర్‌లోని పత్రాల వినియోగానికి అనుమతి ఇస్తుండటం గమనార్హం..

అనుసంధానం..

డిజీలాకర్‌కు అనుసంధానమైన ప్రభుత్వ శాఖల పత్రాలను భద్రపరుచుకోవచ్చు. ఇందుకు ఆయా పత్రాల రిజిస్ట్రేషన్ సంఖ్య నమోదు చేస్తే సరిపోతుంది. అవన్నీ తెరపై కనిపిస్తాయి. ఒకవేళ అనుసంధానం కాకపోతే స్కాన్ చేసి భద్రపరుచుకోవచ్చు. ఇందుకు 1 జీబీ స్టోరేజీ సామర్థ్యం ఉంటుంది. ప్లాట్‌ఫాం ధ్రువ పత్రాల సమర్పణకు యూఆర్‌ఎల్ లింకు పంపించడానికి కొన్ని సంస్థలు కూడా అనుమతిస్తాయి.



డిజీలాకర్ యాప్ ముఖచిత్రం

ఏయే పత్రాలు అంటే..

ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ, కుల, ఆదాయ, జనన ధ్రువపత్రాలు, ఆస్తులకు సంబంధించినవి, రేషన్‌కార్డు, బీమా పత్రాలు, ఓటరు కార్డు, తదితర పత్రాలను భద్రపరుచుకోవచ్చు. డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్‌కార్డు వంటి పత్రాలను దగ్గర ఉంచుకునే బదులు ప్రభుత్వ అధీకృత యాప్‌లో భద్రపరుచుకుంటే మన సమాచారం సురక్షితంగా ఉంటుంది. డిజీలాకర్‌లో చేరగానే పదోతరగతి మొదలుకొని ఆపై తరగతుల పత్రాలను జతచేయాలి

ఏం చేయాలంటే..

ముందుగానే స్మార్ట్ ఫోన్‌లో ప్లేస్టోర్‌లోకి వెళ్లి డిజీ లాకర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయాలి. దానిని ఓపెన్ చేసి పేరు, పుట్టిన తేదీ, ఈ-మెయిల్, ఫోన్ నంబరు నమోదు చేయాలి. ఆరు అంకెల పాస్‌వర్డ్ ఇవ్వాల్సి ఉంటుంది. చరవాణికి వచ్చిన ఓటీపీని నమోదు చేస్తే ఖాతా తెరుచుకుంటుంది. ఆ తర్వాత యాప్‌లో పాన్‌కార్డు, ఆధార్, పది, ఇంటర్, డిగ్రీ ధ్రువపత్రాలజాబితా కనిపిస్తాయి. అందులో మనకు కావాల్సింది ఎంచుకొని అడిగిన మేర వివరాలు నమోదు చేయాలి.

విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దే అవకాశం

కుంటాల, న్యూస్‌టుడే: ప్రతి పౌరుడిని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకే దక్కుతుందని ఎంఈఓ వాటోలి ముత్యం అన్నారు. ఇటీవల డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికైన ఏడుగురిని కల్లూరులో శుక్రవారం గ్రామ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. జిల్లాలోనే ఒక గ్రామం నుంచి అత్యధికంగా ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఏపీఓ గట్టుపల్లి నవీన్, సంఘ నాయకులు లోక సంధ్య, బరుకుంట నవీన్, ఆయా శాఖల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



కల్లూరులో ఉపాధ్యాయ అభ్యర్థులను సన్మానిస్తున్న ఎంఈఓ ముత్యం, గ్రామ ఉద్యోగులు

వ్యవసాయ కూలీ బిడ్డ



ఆదిలాబాద్ పట్టణం ఇందిరమ్మ కాలనీకి చెందిన వ్యవసాయ కూలీ సట్లవార్ జ్యోతి కుమారుడు హర్ష్ బంగారుగూడ ఆదర్శ పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. తండ్రి సంజయ్ అనారోగ్యంతో చనిపోయాడు. అమ్మ ఆశలు నెరవేర్చే దిశగా వికసిత్ భారత్ పోటీల్లో ప్రతిభ చాటాడు. జిల్లాలోని ప్రదేశాలను చూడని తాను ఏకంగా గుజరాత్‌లో ఏడు రోజులపాటు జరిగే సదస్సుకు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు.

జిల్లా గురించి గర్వంగా చెబుతా..



ఆదిలాబాద్ పట్టణం శాంతినగర్‌కు చెందిన గుండావార్ మహేష్-శీతల్ దంపతుల కూతురు అక్షర ప్రేరణ జాతీయ సదస్సుకు ఎంపికయ్యారు. పట్టణంలోని లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న తాను సదస్సులో జిల్లా గురించి గర్వంగా చెబుతానని అక్షర చెబుతోంది.

ప్రతిభ చాటి..

ప్రేరణలో మెరిసి

● జాతీయ సదస్సుకు ఆదిలాబాద్ విద్యార్థుల ఎంపిక

● నేడు గుజరాత్‌కు పయనం

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే:

వికసిత్ భారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల్లో చిన్ననాటి నుంచి జాతీయతభావం పెంపొందించేలా 'ప్రేరణ ఉత్సవ్' పేరిట కార్యక్రమం నిర్వహిస్తోంది. జిల్లాస్థాయిలో వివిధ పోటీలు నిర్వహించి ఆ పోటీల్లో ప్రతిభ కనబర్చినవారిని జాతీయస్థాయి సదస్సుకు ఎంపిక చేసింది. జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. గైడ్ టీచరుతో కలిసి వారిద్దరు శనివారం గుజరాత్ రాష్ట్రంలోని వాడ్‌నగర్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.


విద్యార్థులకు దేశ చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, దేశం కోసం ఏం చేయాలనే లక్ష్యాలను నిర్దేశించేలా కేంద్రం 'ప్రేరణ ఉత్సవ్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏప్రిల్‌లో అన్ని పాఠశాలల నుంచి ప్రతిభ ఉన్న ఇద్దరు విద్యార్థుల చొప్పున ఆదిలాబాద్‌లోని కేంద్రీయ విద్యాలయంలో 70 మందికి ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభకనబర్చిన వారిని ముఖాముఖి ద్వారా జాతీయ సదస్సుకు ఎంపిక చేశారు. అలా బంగారుగూడ ఆదర్శ పాఠశాల విద్యార్థి సట్లవార్ హర్ష్, లిటిల్‌ఫ్లవర్ విద్యార్థిని గుండావార్ అక్షర ఎంపికయ్యారు.

రేపటి నుంచి శిక్షణ తరగతులు

ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు గుజరాత్ రాష్ట్రం మేహసన జిల్లా వాడ్‌నగర్ కేంద్రీయ విద్యాలయంలో జాతీయ సదస్సు జరగనుంది. ఏడు రోజులపాటు స్వాభిమాన్, ధైర్య సాహసాలు, భిన్నత్వంలో ఏకత్వం, సత్య నిష్ఠ, నిజాయితీ-నాయకత్వం, సాంకేతిక, విశ్వసనీయత, స్వేచ్ఛ-కర్తవ్యం, దేశభక్తి, సంస్కృతి, సంప్రదాయాలు వంటి అంశాల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. చారిత్రక ప్రదేశాలను చూపించనున్నారు. తెలుగు రాష్ట్రాల విద్యార్థులతోపాటు మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, రాజస్థాన్, అసోం, ఒడిశా, బిహార్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల విద్యార్థులతో కలిసి జిల్లా విద్యార్థులు సదస్సులో పాల్గొననున్నారు. సదస్సులో నిర్వహించే ప్రతిభా పోటీల్లో ఎంపికైతే జనవరి 26న రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, నగదు పురస్కారం ఇవ్వనున్నారు.

ప్రతినబూనితే.. ప్రగతి ప్రస్థానమే

● ఉమ్మడిజిల్లాకు అపార అవకాశాలు..



ఈటీవీ ఆదిలాబాద్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సహజ సిద్ధమైన వనరులు సద్వినియోగమయ్యేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కంకణబద్ధులై ఆలోచిస్తే జిల్లా విజేతగా నిలుస్తోంది. విజయదశమి సందర్భంగా ఇక్కడున్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని ప్రతిన బూనితే ఉమ్మడి జిల్లా విజయ ప్రస్థానానికి అడ్డే ఉండదు..

అధికారుల పాత్ర

నిజాం ఏలుబడిలో మానవ పరిణామ శాస్త్రవేత్తగా వచ్చిన ఇంగ్లాండ్‌కు చెందిన హైమన్‌డార్ఫ్ మనసును గెల్చుకున్న ఉమ్మడి జిల్లా ప్రజానీకం సేవాగుణంతో పని చేసిన అధికారులను ఎప్పుడూ మర్చిపోలేదు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థికశాఖ కమిషనర్ రామకృష్ణారావుతోపాటు అహ్మద్‌బాబు, జ్యోతిబుద్ధ ప్రకాశ్, దివ్య దేవరాజన్‌లను గుర్తు చేసుకుంటారు. విధి నిర్వహణను పరమావధిగా భావిస్తూ ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా నేటి అధికారులు పని చేస్తే ప్రజలకు మేలు జరుగుతుంది. జిల్లా ఖ్యాతి ఇనుమడిస్తుంది.

చేయాల్సిందేమిటి



కడెం, సాత్నాల, మత్తడివాగు, గడ్డెన్నవాగు, స్వర్ణ, ఎల్లంపల్లి జలాశయాలను ఆధునికీకరిస్తే ప్రతీ ఎకరానికి నీరవ్వవచ్చు. రెండు పంటలు పండించడానికి ఆస్కారం ఏర్పడుతుంది. మారుతున్న సమాజానికి అనుగుణంగా అటవీ ఉత్పత్తుల వినియోగంలో ఉట్నూరు ఐటీడీఏ, గిరిజన కో-ఆపరేటివ్ సొసైటీ(జీసీసీ)లను ప్రక్షాళన చేస్తే ఆదివాసీ, గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేసినట్లే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తే ఉమ్మడి జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపవచ్చు.

మనకున్నదేంటి



ఉమ్మడి జిల్లా 16,203 చదరపు కిలోమీటర్లతో విస్తరించి ఉంది. ఒకప్పుడు 40 శాతం అటవీ ప్రాంతముంటే ప్రస్తుతం 27 శాతానికి పరిమితమైంది. దాదాపు 28 లక్షల జనాభా ఉండగా మాంగనీసు, బొగ్గు, సున్నపురాయి ఖనిజ సంపద కలిగి ఉంది. పత్తి పంటకు ప్రసిద్ధి పొందింది. ఉమ్మడి రాష్ట్రంలో సోయా సాగుకు పేరెన్నికగన్నది. కూరగాయలు, మిరప, నువ్వులు, పసుపు, వరి పంటలకు అనుకూలంగా ఉంది. జీవనదులు గోదావరి, ప్రాణహిత, పెన్‌గంగ సహా వాగులు, సెలయేళ్లకు కొదువలేదు.

నేతల చొరవ



గోండు వీరుడు కుమురం భీం, స్వాతంత్ర్య తొలితరం నేతలైన వన్నెల ఎల్లన్న, దాజీ శంకర్, కస్తాల రాంకిషన్, కొండా లక్ష్మణ్ బాపూజీ, సామల సదాశివలాంటి వారి త్యాగనిరత అమోఘమైనది. జోడేఘాట్, ఇంద్రవెల్లి పోరాట పటిమ ఉద్యమ చరిత్రను చాటేదే. ఆ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాప్రతినిధులు పక్షపాతం లేకుండా ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగితే ఉమ్మడి జిల్లా సర్వతోముఖాభివృద్ధి సాధ్యపడనిదేం కాదు. బాసర ఆర్జీయూకేటీకి అనుబంధంగా మరో విశ్వవిద్యాలయం సహా జిల్లాకో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు, నాలుగు వైద్య కళాశాలలను బలోపేతం చేస్తే విద్య, వైద్యం, ఉపాధి కల్పనలో జిల్లా అగ్రస్థానంలో నిలుస్తుంది. కవ్వాల్ అభయారణ్యం, కుంటాల, గాయత్రి, పొచ్చెర ప్రాశస్త్యాన్ని గుర్తించి అభివృద్ధి చేస్తే పర్యాటక రంగంలో కొత్త శోభ సంతరించుకుంటుంది.

మూసివేత దిశలో..

ప్రైవేటు డిగ్రీ కళాశాలలు

● ఫీజుల చెల్లింపులో ప్రభుత్వ తాత్సార ఫలితం

ఉమ్మడి జిల్లాలో ప్రైవేటు డిగ్రీ కళాశాలలు మూసివేత దిశగా పయనిస్తున్నాయి. మూడేళ్లుగా ప్రభుత్వం నుంచి బకాయిలు రాకపోవడంతో విద్యాసంస్థలను యజమానులు నిర్వహించలేని స్థితికి చేరుకున్నారు. తక్షణం నిధులు విడుదల చేస్తే తప్ప తాము ముందుకెళ్లలేమని భీష్మించుకు కూర్చున్నారు. ఈ క్రమంలో దసరా సెలవుల తర్వాత కళాశాలలు తెరవబోమని స్పష్టంచేస్తూ యూనివర్సిటీ అధికారులు, ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేస్తున్నారు. -న్యూస్‌టుడే, నిర్మల్ పట్టణం



కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ మల్లారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘు బాధ్యులు

ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు: సుమారు 94

రావాల్సిన బకాయిలు: దాదాపు రూ.60 కోట్లకు పైగానే..

ఉద్దేశం ఇదీ..

ఆర్థిక కారణాలతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కావొద్దనే లక్ష్యంతో 2008లో అప్పటి ప్రభుత్వం బోధనా రుసుముల చెల్లింపు పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రైవేటులో చదివే విద్యార్థులకు వారి కోర్సుల రుసుములు ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఇది రెండు రకాలు. మొదటిది ఎంటీఎఫ్- మెయింటెనెన్స్ ఆఫ్ ట్యూషన్ ఫీ (విద్యార్థుల మెస్‌ఛార్జీల కోసం.. ఇది విద్యార్థుల వ్యక్తిగత ఖాతాల్లో జమవుతుంది), రెండోది ఆర్‌టీఎఫ్- రీఎంబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీ (కళాశాలలకు చెల్లించేది, ఇది యాజమాన్య ఖాతాల్లో జమవుతుంది). మొదట్లో నిర్ణీత సమయంలోనే విద్యార్థులకు, కళాశాల యాజమాన్యాలకు ఉపకార వేతన రుసుముల చెల్లింపులు జరిగేవి. కానీ, ఇప్పుడా పరిస్థితి లేదు. సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో ఈ ప్రక్రియకు తొలి ఆటంకం ఏర్పడింది. తెలంగాణ ఆవిర్భావం అనంతరం పరిస్థితి మరింత దయనీయంగా మారింది. విద్యార్థులను ఫీజులు అడగలేక, ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు పొందలేక, భవన అద్దె, జీతభత్యాలు, నిర్వహణ వ్యయం.. ఇవన్నీ భరించలేక, అప్పులు చేయడం, వాటికి వడ్డీలు చెల్లించలేక చివరకు మూసేస్తామని ప్రభుత్వానికి నివేదించే స్థాయికి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు చేరుకున్నాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు మూతబడగా, మరి కొన్ని అదే దారిలో పయనిస్తున్నాయి.

హైకోర్టులో పిల్ దాఖలు చేశాం: నంగె శ్రీనివాస్, ప్రిన్సిపల్, త్రిదేవి డిగ్రీ కళాశాల, నేరడిగొండ

దాదాపు పదేళ్లుగా అస్తవ్యస్తమై, మూడేళ్లుగా ఉపకార వేతన రుసుముల చెల్లింపులు లేక ప్రైవేటు డిగ్రీ కళాశాలల నిర్వహణ భారమైంది. ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు ఎన్నోమార్లు విన్నవించాం. అయినా ఫలితం లేకపోయింది. దీంతో కళాశాలలు మూసేసే పరిస్థితి వచ్చింది. ఇక చేసేదేంలేక ప్రభుత్వంపై న్యాయ పోరాటానికి సిద్ధమయ్యాం. తాజాగా హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశాం. పండగ తర్వాత విచారణ మొదలు కానుంది.

ఆందోళన బాటలో..

నిధులు విడుదల చేయాలని విద్యార్థులు, యాజమాన్యాలు, విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. డబ్బుల్లేక నిర్వహణ భారంగా మారుతోందని కళాశాలలు వాపోతుండగా, ప్రభుత్వంపై ఆధారపడి ప్రవేశాలు పొందిన తమ పిల్లల చదువులు కొనసాగించలేక, ఫీజులు చెల్లించలేక, పై చదువులకు వెళ్లే అవకాశాన్ని కోల్పోతున్నారని పోషకులు ఆవేదన చెందుతున్నారు. విద్యార్థుల నుంచి రుసుములు వసూలుకు ఒత్తిడిచేస్తే ఆ కళాశాలలను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాలంటూ ఉన్నతవిద్యా మండలి అధికారులు ఆదేశిస్తుండటంతో నిస్సహాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

నేటితో ముగియనున్న నవరాత్రి ఉత్సవాలు



సిద్ధిధాత్రి రూపంలో అమ్మవారు

ముధోల్(బాసర), న్యూస్‌టుడే: బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం పూర్ణాహుతితో ముగియనున్నాయి. తొమ్మిది రోజుల క్రితం ప్రారంభమైన ఉత్సవాలు శుక్రవారం కొనసాగాయి. అమ్మవారు సిద్ధిధాత్రి రూపంలో దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు చేశారు. సరస్వతి దీక్షలు తీసుకున్న భక్తులు అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేదపండితులు చండీయాగం ప్రారంభించారు. గణపతి పూజ, మండపారాధన, స్థాపిత దేవతాహవనం, తదితర పూజలు చేశారు. శనివారంతో నవరాత్రి ఉత్సవాలు ముగియనుండటంతో వేకువజామున నుంచి చండీహోమం, మహాపూర్ణాహుతి ఉంటుందని, అమ్మవారి అభిషేకం అనంతరం భక్తులకు దర్శనం ఉంటుందని ఆలయాధికారులు తెలిపారు.



మోహన్‌ను సన్మానిస్తున్న స్థానికులు

ఆ ఊరిలో ఆయనే తొలి ప్రభుత్వ ఉద్యోగి

మామడ, న్యూస్‌టుడే: మండలంలో మారుమూలన ఉండే గ్రామం గోండుగూడ. వ్యవసాయమే ప్రధాన ఆధారంగా జీవించే అక్కడి ఆదివాసీలు ఊరిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో చదివి అక్కడితోనే ఆపేసిన వారే అధికం. అలాంటి గ్రామంలో ఇప్పటి వరకు ఎవరూ ప్రభుత్వ ఉద్యోగం సాధించలేదు. తాజా నియామకాల్లో మోహన్ ఎస్జీటీగా ఎంపికై ఆ ఊరిలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన తొలి వ్యక్తిగా రికార్డు సాధించారు. 5 తరగతి వరకు గ్రామ బడిలో, ఆ తర్వాత పదో తరగతి వరకు ఖానాపూర్ ఆశ్రమ పాఠశాలలో, ఇంటర్ నిర్మల్‌లో, డీఎడ్ ఆదిలాబాద్‌లో పూర్తి చేసిన మోహన్ వ్యవసాయం చేసుకుంటూనే డీఎస్సీకి సిద్ధమయ్యారు. తమ గూడెం వాసి కష్టానికి ఫలితం దక్కడంతో అక్కడి ఆదివాసీల్లో ఆనందం కనిపించింది. శుక్రవారం పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీలు ఆ యువ ఉపాధ్యాయున్ని, కుటుంబ సభ్యులను సన్మానించారు.

ఉచిత వైద్యశిబిరం

దిలావర్‌పూర్: మండలంలోని కాల్వ గ్రామంలో శుక్రవారం నిర్మల్‌లోని రమేష్‌రెడ్డి మల్టీపర్పస్ ఆసుపత్రి నిర్మల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. వైద్యులు రమేష్‌రెడ్డి, గోపాలకృష్ణ, శివకుమార్, శ్రీనివాస్, రాజశేఖర్, నీలిమ పాల్గొన్నారు.

EENADU Classifieds

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

PEOPLE CARE

OLD AGE HOME

ఒమేగా హోంకేర్ వంట/ఇంటిపని, వృద్ధులకు, పేషంట్లని, చిన్నపిల్లలను 24గం|| చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్. ✆ 89776 39664, 89776 39665.

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs. 300/- Only
Colour Rs. 350/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details Contact:
Adilabad: 99590 97631 90005 66042

JOBS

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 90005 66042
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11479

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా...
నిర్మల్ 97053 46693
భైంసా 63099 94649
ఖానాపూర్ 96401 62091

తీగ జాతి మొక్కల తొలగింపు

నిర్మల్, న్యూస్‌టుడే: 'అల్లుకున్న నిర్లక్ష్యం.. సబ్‌స్టేషనే నిదర్శనం' శీర్షికన గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎస్ఈ శ్రీనివాస్, డీఈ నాగరాజు ఆదేశాల మేరకు స్థానిక అధికారులు సిబ్బందితో కలిసి అక్కాపూర్ సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్తు తీగలకు అల్లుకున్న తీగజాతి మొక్కలను తొలగించారు.



తీగలను తొలగించిన అనంతరం విద్యుత్తు ఉపకేంద్రం

వేతనాలడిగితే కేసులా: భాజపా

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: బల్దియాలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ నిరసన చేపడితే భాజపా నాయకులపై కేసులు నమోదుచేయడం విడ్డూరమని భాజపా జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి మండిపడ్డారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన సమ్మెతో పట్టణమంతా చెత్త పోగై, ఎక్కడికక్కడ దుర్గంధం వెదజల్లే పరిస్థితి నెలకొందని గుర్తుచేశారు. ఈ కారణంగానే తమ పార్టీ ఆధ్వర్యంలో కొన్ని ప్రాంతాల్లో చెత్తను స్వయంగా శుభ్రం చేశామని, అధికారుల కళ్లు తెరిపించేందుకు మున్సిపల్ ప్రాంగణానికి చెత్తను తీసుకొచ్చామని చెప్పారు. నిరసన తీవ్రత ప్రభుత్వం దృష్టికి చేరడంతోనే సమస్యను తాత్కాలికంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారన్నారు. నాయకులు అయ్యన్నగారి భూమయ్య,రావుల రాంనాథ్, సామ రాజేశ్వర్‌రెడ్డి, రాచకొండ సాగర్, సాదం అరవింద్, నారాయణగౌడ్, శ్రీరామోజు నరేశ్, అల్లం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి: పుర ఛైర్మన్

నిర్మల్ అర్బన్: నిర్మల్ మున్సిపాలిటీ ఒప్పంద కార్మికులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేసిందని 'పుర' ఛైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. శుక్రవారం నిర్మల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. తొమ్మిది రోజులపాటు సమ్మె చేయడంతో పలు ఇబ్బందులు తలెత్తాయని, వాటిని తీర్చేందుకు తమ వంతు కృషి చేశామని చెప్పారు. వసూలయ్యే పన్నులతో జీతాలు చెల్లించే వారమని, అయితే ఆదాయ వనరులు లేక ఆలస్యమైందని వెల్లడించారు. పరిస్థితిని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుకు వివరించడంతో ఆయన మంత్రి సీతక్కకు తెలియజేశారని, వెంటనే స్పందించి దసరా పండగ సందర్భంగా కార్మికులు, సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.5వేలు చెల్లించేలా చొరవ తీసుకున్నారన్నారు. ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి సమ్మె విరమణకు ప్రయత్నం చేశారని తెలిపారు.

మంత్రాల నెపంతో హత్యలు దారుణం: జవివే

నిర్మల్ పట్టణం: శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన రంగాల్లో దూసుకెళ్తున్న ఈ ఆధునిక కాలంలోనూ మంత్రాలు, చేతబడుల నెపంతో హత్యలు జరుగుతుండటం దారుణమని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు అంకం గంగాధర్ అన్నారు. జిల్లాకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సంఘ సమావేశంలో మాట్లాడారు. ఇటీవల నల్గొండ, మెదక్ జిల్లాల్లో ఈ తరహా ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. సంఘ బాధ్యులు రఫీక్, సుదర్శన్, బాజారెడ్డి, రాములు, నారాయణవర్మ, నర్సయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మామడలో క్రికెట్ పోటీలు ప్రారంభం

మామడ, న్యూస్‌టుడే: మండలంలోని గాయిదీపల్లి మాజీ సర్పంచి రాందాస్ సౌజన్యంతో శుక్రవారం మామడలో క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు. వీటిని స్థానిక ఎస్సై సందీప్ ప్రారంభించారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.9వేలు, రెండో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5 వేలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, ప్రత్యేక బహుమతులు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, హన్మాగౌడ్, సీతారాం, పాషా, లింగుపటేల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

GOVERNMENT OF TELANGANA TELANGANA VAIDYA VIDHAN PARISHAD GOVERNMENT AREA HOSPITAL BHAINSA, DIST:NIRMAL

No.78/TVVP-AHB/2024 Dt: 11.10.2024

SHORT OPEN TENDER NOTICE

Sub: TVVP-Shopping Complex Area Hospital Bhainsa-called for fresh tenders to (2) shops situated at Government Area Hospital premises Bhainsa-Reg.

Ref: 1. Rc.No.TVVP/13763/2022 Office of the Collector and District Magistrate, Nirmal Dated: 18.02.2023
2. Note:01/TVVP-AHB/2024 approval of the Additional Collector (Local bodies) Nirmal District on 20.01.2024
3. Note 04/TVVP-AHB/2024 approved the Collector& District Magistrate, Nirmal on 05.03.2024
4. Note 21/TVVP-AHB/2024 approval of the Additional Collector (Local bodies) Nirmal District on 08.10.2024

It is to inform to general public that it has been proposed to lease Two (02) shops in the commercial complex of TVVP, Government Area Hospital Bhainsa Nirmal District under public Auction and the will be leased for Five (5) years on monthly rental basis on dt: 18.10.2024 at 10.30 AM in the premises of O/o Government Area Hospital Bhainsa. Those who are interested can The open auction will be conduct on monthly fixed rent and the highest successful bidder will be allot the shop. The terms and conditions of the tenders as follows.

1. Application starts from : 14.10.2024
2. Last Date of Application : 17.10.2024
(along with Application Fee :Rs 10,000/- (Rupees Ten Thousand only)
3. Date of Open Auction : 18.10.2024
(participate the open auction along With security deposit of Rs. 10,00,000/-) (Rupees Ten Lakhs Only)

The following are the details of shops under tender.

S.No.	Location	Shop No.s	Security Deposit
1	Government Area Hospital Bhainsa	03 and 09	Rs. 1000000/- (Rupees Ten Lakhs only) for each shop

Shop No: 1 to 10 Monthly Rent 25,000/- (Rupees Twenty Five Thousand only) per shop.

Those who are interested in the Tender Auction for above said shops should follow the following instructions.

1. Those who are willing to participate should be paid application fee of Rs 10,000/- (Rupees Ten Thousand only) D.D. in favor of **NHM TVVP AREA HOSPITAL BHAINSA NIRMAL DISTRICT** this Amount will not be refunded.
2. Submit the application from along with the security deposit Rs 10, 00, 000/- (rupees Ten Lakhs only) and the Hon'ble High Court has issued conditions is modified to the extent that the successful bidder should deposit the monthly rent for a period of twelve (12) order writ petition No. 18335 of 2022. The rent amount of (12) months should be paid in one installment by the successful bidder immediately after the auction in the shop of Demand Draft in favor of **NHM TVVP AREA HOSPITAL BHAINSA NIRMAL DISTRICT** on Dt: 19.10.2024 by 5.00 p.m nature/ type of business should be mentioned in the application form.
3. Further entry pass will be provided to participate in this auction. Those who don't pay the security deposit of **Rs 10,00,000/-** (rupees Ten Lakhs only) will be eliminated or rejected from participating in the auction.
4. Only one shop will be allotted to one family. This tender will be valid for only (5) years and the monthly rent for shops of (12) months should be paid in one installment at time by successful bidder as per given schedule. Further shop can be renewed as per the Government rules and regulations.
5. The Auction will begin from Rs.25000/- (Rupees Twenty Five Thousand only) monthly rent to each shop and the highest monthly rent bidder will be allotted the shop. The person for whom the shop will be allotted in this tender, should enter into agreement by way of registered lease deed with his/her person amount or else the security deposit of **Rs. 10,00,000/-** (Rupees Ten Lakhs only) will not be refunded. In that case, the shop will be allotted to the second bidder who was in the next position in serial number in the auction for the same amount as of the first bidder.
6. Those who got shop under this tender should inform before (3) months to vacate the shop. The security deposit of Rs. 10,00,000/- (Rupees Ten Lakhs) will be refunded at the time of vacant of the shop.
7. The security deposit of **Rs 10,00,000/-** (Rupees Ten Lakhs) DD will be refunded to the unsuccessful bidder immediately after completion of open auction on dated 18.10.2024.
8. Those who got the shop under tender are not allowed to run Automobiles, Hotels, Bar & Restaurant, and Diesel servicing centers etc or any hazardous activities.
9. Those who got shop under this tender for (5) years should not be given sub-lease/sub-let to any other party. If given tender will be cancelled and re auction will be conducted.
10. Expenditure incurred in getting electricity connection should be borne by the bidder.
11. No changes or alterations to the shops are allowed under any Circumstances without any prior information to this office, if done the lease agreement will be cancelled.
12. All rights are reserved with Telangana Vaidya Vidhana parishad for Cancelling the tender without show causing the reason for rejection.

Sd/-Civil Surgeon & Medical Supd.
Govt AREA HOSPITAL, BHAINSA, Dist: Nirmal (T.G.)



కుంటాల: కల్లూరులో హోమం నిర్వహిస్తున్న అర్చకుడు ప్రకాష్ జోషి, భక్తులు



భైంసా మండలం తిమ్మాపూర్‌లో ..



నిర్మల్ మండలం మేడిపల్లిలో..


హోమాలు, పూజలు

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు శుక్రవారం జిల్లావ్యాప్తంగా దుర్గామాత విగ్రహాల వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. ధనలక్ష్మి రూపంలో అమ్మవారిని అలంకరించారు. భక్తులు సతీసమేతంగా చండీ హోమాల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఆయుధపూజలు, అన్నదానాలు నిర్వహించారు.

-న్యూస్‌టుడే, మామడ, కుంటాల, భైంసా గ్రామీణం, నిర్మల్ గ్రామీణం, ఖానాపూర్, ఖానాపూర్ గ్రామీణం, దస్తురాబాద్:



మామడ: పొన్కల్‌లోని మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కరెన్సీ, నాణేలతో అలంకరణ



దస్తురాబాద్: మున్యాల్ శోభాయాత్రలో దుర్గమ్మ



ఖానాపూర్: శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి దుర్గాదేవి శోభాయాత్ర..



ఖానాపూర్ మండలం నడింపల్లిలో దుర్గామాత ఆలయంలో నిర్వాహకులతో సీఐ సైదారావు, ఎస్సై రాహుల్



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి

పరిశ్రమ తరలించే వరకు పోరు

దిలావర్‌పూర్, న్యూస్‌టుడే: వ్యవసాయానికి అనుగుణంగా పచ్చని పంటపొలాల్లో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ పరిశ్రమను తరలించే వరకు భాజపా తరఫున న్యాయపోరాటం చేస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి, నాయకుడు అయ్యన్నగారి భూమయ్య పేర్కొన్నారు. దిలావర్‌పూర్ శివారులో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమ రద్దుకు గ్రామస్థులు 81వ రోజులుగా కొనసాగిస్తున్న రిలే నిరాహారదీక్షకు శుక్రవారం వారు మద్దతు తెలిపి మాట్లాడారు. పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా 16న నిర్వహించే బహిరంగ సభకు తమ పార్టీ తరఫున మద్దతిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు శైలేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, గ్రామ ఐకాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎకరానికి 10 క్వింటాళ్ల సోయా కొనుగోలు చేయాలి

కుభీరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఎకరానికి 10 క్వింటాళ్ల చొప్పున సోయా కొనుగోలు చేయాలని భారాస మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయనిక్కడ రైతులతో కలిసి మాట్లాడారు. ఎకరానికి 8-10 క్వింటాళ్ల దిగుబడి వస్తే ఆరు క్వింటాళ్లే కొనుగోలు చేయడం సరికాదన్నారు. మిగిలిన సోయాను వ్యాపారులు అడిగిన ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఉందని చెప్పారు. పంటల నమోదులో ఏఈఓల నిర్లక్ష్యం వహించారని, సోయ పంట సాగుచేస్తే పత్తిపంటగా రికార్డుల్లో నమోదైందన్నారు. ఇంకొందరు రైతులకు ఎకరాల్లో సాగుభూమి ఉంటే గుంటల్లో నమోదు చేశారని విమర్శించారు. దీని వల్ల సంబంధిత రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

ఒంటికాలిపై.. కొంగజపం!

లోతుగా ఉన్న కుంట నీటిలో ఓ కొంగ ఒంటి కాలి మీద ఎలా నిలబడిందని ఆశ్చర్యం కలిగిస్తుంది కదూ.. నీటిపై కొంగ నిలబడి ఉన్న విషయం నిజమే అయినా నీటిలో ఓ బండరాయి ఉంది. అది చూపరులకు కనిపించడం లేదు. ఖానాపూర్ మండలం మస్కాపూర్ కుంటలో కనిపించిన చిత్రమిది.

- న్యూస్‌టుడే, ఖానాపూర్





బతుకమ్మతో తెలంగాణ వాసులు



నిర్మల్ అర్బన్ : బతుకమ్మలతో వినాయకనగర్ మహిళలు

బతుకమ్మ సంబరాలు

మామడ, న్యూస్‌టుడే: దుబాయ్‌లో బతుకమ్మ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. గల్ఫ్ తెలంగాణ ఫోరం(జీటీఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవంలో తెలుగు కుటుంబాల వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మన ఆటపాటలు, సంస్కృతి సంప్రదాయాలతో అలరించారు. జీటీఎఫ్ వ్యవస్థాపకుడు ఆకుల సురేందర్ పటేల్, వెంకటేశ్, యుజ్వేందర్, శ్రీకాంత్, బాలరాజ్‌గౌడ్‌తో పాటు నిర్మల్ జిల్లా వాసులు సట్ల రాజు, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


నిర్మల్ అర్బన్: నిర్మల్ పట్టణంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. తీరొక్క పూలతో అందంగా ముస్తాబు చేసి, కోలాటాలు ఆడుతూ, పాటలు పాడుతూ వేడుకలు జరిపారు.

నేడు సాయిబాబా పుణ్యతిథి

నిర్మల్: పట్టణ సమీపంలోని శ్రీ గండిరామన్న క్షేత్రంలోని సాయిబాబా ఆలయంలో శనివారం పుణ్యతిథి కార్యక్రమం ఉంటుందని సాయి దీక్షా సేవాసమితి అధ్యక్షుడు లక్కడి జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. విజయదశమి రోజున నిర్వహించుకునే సాయిబాబా పుణ్యతిథి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

దత్తవెంకటసాయి ఆలయంలో పూజలు

కుంటాల, న్యూస్‌టుడే: మండలంలోని కల్లూరు శ్రీదత్తవెంకటసాయి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు 24 గంటలపాటు అఖండ సాయినామస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్చకులు సాయికృష్ణ, రమేష్ ఆధ్వర్యంలో అభిషేకం, హారతి, గౌరి, గణపతి, కలశస్థాపన, అర్చన, ధుని తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.



కల్లూరు ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ప్రసాద వితరణ

నిర్మల్ పట్టణం: అయ్యప్ప సేవాసమితి నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని దుర్గామాత మండపాలకు ప్రసాద వితరణ చేశారు. అధ్యక్షుడు బద్రి శ్రీనివాస్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలు పాటిస్తూ భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నాయకులు కుంటాల సాయినాథ్, పూదరి జనార్దన్, పతికె యువరాజు, జిందం గోవర్ధన్, జాప ప్రకాశ్, సాదం ఆనంద్, గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మారుమూల ప్రాంతాల్లోని ఖాళీలు భర్తీచేయాలి

నిర్మల్ పట్టణం: జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజేశ్‌నాయక్, క్రాంతికుమార్ కోరారు. చాలా చోట్ల బోధకుల్లేక ఏకోపాధ్యాయ పాఠశాలలు మూతబడుతున్నాయని గుర్తుచేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయింపు ఉండేలా చూడాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారులు ఈ విషయంలో తగిన చొరవ తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని అభ్యర్థించారు.

'విలువలతో కూడిన వ్యాపార రత్నం'

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: సాధారణంగా లాభాపేక్షతో ఉండే వ్యాపారరంగంలో విలువలను పాటిస్తూ అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిన మహనీయుడు రతన్‌టాటా అని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన మృతికి సంతాపంగా పలువురు జాతీయవాదుల ఆధ్వర్యంలో స్థానిక చైన్‌గేట్ ప్రాంతంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంగిశెట్టి ప్రవీణ్‌కుమార్, నారి వినోద్‌కుమార్, సిర్ప సంతోశ్, శివకుమార్, రాపర్తి అనూష, భూపాల్, మెంగ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకోట పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని పురాతన దేవరకోట శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ఆలయ ఆవరణలో చేపట్టిన కార్యక్రమంలో ఛైర్మన్‌గా కొండ శ్రీనివాస్, ధర్మకర్తలుగా గుల్లె రాజన్న, ఆరె చిరంజీవి, చెట్‌పల్లి సంతోష్, వొడ్నం నరేందర్, జాదవ్ అనిత, మోత్కూరి దేవేందర్‌గౌడ్, ఎక్స్ అఫిషియో సభ్యుడిగా సీనియర్ అర్చకుడు సిరిసెనహరి నవీన్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ రాజమౌళి, ఈవో భూమయ్య వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపల్ ఛైర్మన్ గండ్రత్ ఈశ్వర్, నిర్మల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భీంరెడ్డి, వైస్ ఛైర్మన్ ఈటెల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఛైర్మన్, ధర్మకర్తలు

నియామకాలపై హర్షం

నిర్మల్ అర్బన్: పట్టణంలోని దేవరకోట శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి, బంగల్‌పేట్ శ్రీ మహాలక్ష్మీ ఆలయాల కమిటీ ఛైర్మన్లుగా కె.శ్రీనివాస్, కె.శ్రీకాంత్ నియామకంపై కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నిర్మల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వారిరువురిని సన్మానించారు. పార్టీ పట్టణాధ్యక్షుడు నాందేడపు చిన్ను, నాయకులు కొంతం గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

మీరు చదవండి.. మేము అండగా ఉంటాం

సారంగాపూర్: గ్రామంలోని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆ ఊరి ఉద్యోగులు పిలుపునిచ్చారు. సారంగాపూర్ మండలం జామ్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం విద్యావంతులు, ఉద్యోగులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థుల చదువు, ఆర్థిక ఇబ్బందులు తీర్చడానికి అండగా నిలుస్తామని భరోసా నిచ్చారు. ఇటీవల ప్రభుత్వ కొలువులు సాధించిన వారిని, వైద్య విద్యలో సీట్లు పొందిన వారిని, పలు కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని సత్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు కటకం మురళి, రవి కుమార్, కవి, విద్యావేత్త తుమ్మల దేవరావు, గ్రామ విద్యావంతుల, ఉద్యోగులు అధ్యక్షుడు దర్శనం దేవేందర్, భాజపా మండలాధ్యక్షుడు కరిపె విలాస్, స్థానిక నాయకులు చెన్న రాజేశ్వర్, నారాయణ, గ్రామ ఉద్యోగ సంఘ సభ్యులు, గ్రామస్థులు, విద్యావంతులు పాల్గొన్నారు.



సన్మానం పొందిన నూతన ఉద్యోగులు, విద్యార్థులతో గ్రామ ఉద్యోగులు

సంక్షిప్త సమాచారం

మహిషాసుర దహనం

నిర్మల్ పట్టణం: శరన్నవరాత్రుల్లో భాగంగా స్థానిక నందిగుండం ప్రసన్న దుర్గామాత ఆలయంలో గురువారం రాత్రి మహిషాసుర దహనం నిర్వహించారు ఆలయ వ్యవస్థాపకుడు కొండాజి వెంకటాచారి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో రావుల రాంనాథ్, ముత్యం సంతోశ్‌గుప్తా, వై.సాయన్న, రాజన్న, ప్రభుమూర్తి, నవయుగ మూర్తి, గంగాదేవి, కవిత పాల్గొన్నారు.

ఫ్యాన్ల వితరణ

నర్సాపూర్(జి): గొల్లమాడ నరసింహస్వామి ఆలయ కల్యాణ మండపానికి 15 ఫ్యాన్లు, రూ.5వేల నగదును శుక్రవారం సమత ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ సమత సుదర్శన్ గ్రామ పెద్దలకు అందజేశారు.

డ్రైడేను సక్రమంగా నిర్వర్తించాలి

ఖానాపూర్ గ్రామీణం: డ్రైడే కార్యక్రమాన్ని మంగళ, శుక్రవారాల్లో ప్రతీ ఒక్కరూ సక్రమంగా నిర్వర్తించాలని ఎంపీవో రత్నాకర్‌రావు అన్నారు. మండలంలోని పాత తర్లపాడ్‌లో శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో పాల్గొని పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులకు పలు సూచనలు చేశారు.

దుస్తుల పంపిణీ

కడెం: మండలంలోని పాతమద్దిపడిగ పంచాయతీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు ఆ పంచాయతీ కార్యదర్శి చిటేటి నరేష్ దసరా పండగను పురస్కరించుకుని దుస్తులు అందజేశారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

కడెం: మండలంలోని సారంగాపూర్‌లో వాలీబాల్ పోటీలను శుక్రవారం టీఆర్ఎస్వీ జిల్లా మాజీ అధ్యక్షుడు కొప్పుల నరేష్ ప్రారంభించారు. నాయకులు రాజరెడ్డి, నవీన్, నరేష్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సేవలను విస్తృతం చేస్తాం

భైంసా: తమ ట్రస్టు సేవలను విస్తృతం చేస్తామని అందుకు విద్యావంతుల సలహాలు, సూచనలు అందివ్వాలని మోహన్‌రావు పటేల్ కోరారు. ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టడీ సర్కిల్‌లో అభ్యసించిన 10మంది ఇటీవలి డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా శుక్రవారం వారిని అభినందించి సత్కరించారు. సుభాశ్ జాదవ్, ఎం.గంగాధర్, రామకృష్ణ, మనోజ్‌కుమార్, నూతన ఉపాధ్యాయులు ఉన్నారు.

కొండచిలువ హతం

కుంటాల: మండలంలోని ఓలా శివారులో రైతులు శుక్రవారం సోయా పంటలో పిచ్చిమొక్కలను తొలగించే పనులు చేపట్టారు. ఇదే క్రమంలో భారీ కొండచిలువ కనిపించింది. కర్రలతో దాన్ని కొట్టిచంపారు. ఏడు అడుగుల పొడవు, 18 కిలోల బరువు ఉంది.

దుర్గామాత నిమజ్జనోత్సవానికి భారీ బందోబస్తు

ముథోల్, న్యూస్‌టుడే: దుర్గామాత నిమజ్జనోత్సవానికి భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు భైంసా ఏఎస్పీ అవినాశ్‌కుమార్ అన్నారు. ముథోల్‌లో శుక్రవారం సాయంత్రం దుర్గామాత నిమజ్జనోత్సవ మార్గాలను పరిశీలించారు. నిమజ్జనోత్సవ సమయంలో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దసర రోజు నిర్వహించే ధమ్మచక్రపరివర్తన్ దివస్ శోభాయాత్ర మార్గాన్ని సైతం పరిశీలించి ఎస్సై సాయికిరణ్‌ను వివరాలను అడిగితెలుసుకున్నారు.



దుర్గామాత నిమజ్జనోత్సవ మార్గాలను పరిశీలిస్తున్న ఏఎస్పీ అవినాశ్‌కుమార్

సరైన ఏర్పాట్లు చేయండి

భైంసా: దుర్గామాత విగ్రహాల నిమజ్జనం వేళ బాసర గోదావరి పుష్కర ఘాట్ల వద్ద అపరిశుభ్రత నెలకొందని, ప్రమాద నివారణ చర్యలు లేవని విశ్వ హిందూ పరిషత్తు నాయకులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే పి.రామారావుపటేల్, ఏఎస్పీ అవినాశ్‌కుమార్, ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. గోదావరి వద్ద విద్యుద్దీపాలు, క్రేన్లను ఏర్పాటు చేయాలని కోరారు. విభాగ్ కార్యదర్శి తుమ్మల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జుల్‌వార్ వెంకటేశ్, సహకార్యదర్శి పెరుగు నవీన్, నగర ఉపాధ్యక్షులు రంగు శ్రీనివాస్, రాజేందర్, రాందాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి హిందువు ఆర్ఎస్ఎస్‌లో చేరాలి

భైంసా, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ను మరింత బలోపేతం చేయాలని వక్తలు అన్నారు. పట్టణంలోని గాంధీగంజ్‌లో శుక్రవారం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా విజయదశమి పండుగ నిర్వహించారు. కవాతు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ కేశవ్ బలిరామ్‌హెడ్గేవార్ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళి అర్పించారు. సంఘ్ జిల్లా సహ సంచాలక్ సాధుల కృష్ణాదాస్, హిందూ జాగరణ మంచ్ అఖిల భారతీయ సహ సంఘటన మంత్రి పెడబెల్లె దేవేందర్‌రెడ్డి, డాక్టర్ అనిల్ జాదవ్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి హిందువు ఆర్ఎస్ఎస్‌లో చేరి పాంచ్ పరివర్తన్ పేరిట కుటుంబ ప్రబోధన్, స్వదేశీ, సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, నాగరిక శిష్టాచార్ అంశాలపై పట్టుదలతో పనిచేయాలని పిలుపునిచ్చారు. శాసనసభ్యుడు పి.రామారావు పటేల్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



హెడ్గేవార్ చిత్రపటానికి పూజలు చేస్తున్న డా.అనిల్ జాదవ్, పెడబెల్లె దేవేందర్‌రెడ్డి, సాధుల కృష్ణాదాస్

ఆధునికతను అందిపుచ్చుకోవాలి : ఎమ్మెల్యే

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికనుగుణంగా అన్నిరంగాల్లోనూ ఆధునికత చోటుచేసుకుంటోందని, దీన్ని అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. నిర్మల్ నియోజకవర్గం పరిధిలో ఇటీవల శిక్షణ పూర్తిచేసుకున్న పలువురు గౌడ కులస్తులకు కట్టమయ్య రక్ష- రక్షణ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. నాయకులు సత్యనారాయణగౌడ్, సత్యం చంద్రకాంత్, నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అవార్డులతో విద్యార్థులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, సంఘ బాధ్యులు

ప్రతిభా పురస్కారాల అందజేత

నిర్మల్ అర్బన్: కుమ్మర ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (కేవా) జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్మల్‌లో శుక్రవారం ప్రతిభా పురస్కారాలు అందజేశారు. పది, మాధ్యమిక విద్య వార్షిక ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన, ఉత్తమ ఉపాధ్యాయ-ఉద్యోగ అవార్డు గ్రహీతలు, ప్రభుత్వ కొలువులు సాధించిన వారిని సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తొడిశెట్టి పరమేశ్వర్, పోతుగంటి సాయన్న, వ్యాపారవేత్త నార్లాపురం రవీందర్, నాయకులు బుచ్చన్న, మధు, రవికాంత్, గంగాధర్, భోజన్న, గంగన్న, చంద్రయ్య, శంకర్, రవీందర్ పాల్గొన్నారు.

విజయదశమి & దీపావళి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు, ఆత్మీయులకు విజయదశమి శుభాకాంక్షలతో...
రెడ్డిశెట్టి సంతోష్
రెడ్డిశెట్టి ఆనంద్
నగేష్ ఇండస్ట్రీస్ - కుభీర్
విఘ్నేష్ ఇండస్ట్రీస్ - కుభీర్
వరుణ్ ఫిల్లింగ్ స్టేషన్ - కుభీర్

విజయదశమి(దసరా) శుభాకాంక్షలు
శ్రీ సాయి మెటర్నిటీ & జి.బి.యన్. హాస్పిటల్
ఆంధ్రబ్యాంక్ ప్రక్కన, భైంసా, జిల్లా: నిర్మల్, తెలంగాణ..
✆ : 08752-230111, Cell: 9441375375
డా॥ ముత్యంరెడ్డి B.A.M.S., CCH (Mumbai) Chairman
24/7 Emergency Services
డా॥ పి. వనజ M.B.B.S., M.S Obstetrician & Gynecologist Govt. Civil Asst. Surgeon గోల్డ్‌మెడలిస్ట్

దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు
భైంసా డివిజన్ ప్రజలకు, నాతోటి డాక్టర్లందరికి దసరా శుభాకాంక్షలతో...
కావలెను: గైనకాలజిస్ట్ (లేడీస్ స్పెషలిస్ట్) మరియు జనరల్ ఫిజీషియన్
డా॥ ఆర్.రమేష్-అర్చన MBBS, M.S. Laproscopic Surgeon
అక్షర మల్టి స్పెషాలిటి హాస్పిటల్
వేదం స్కూల్ ముందర, డాక్టర్స్‌లైన్, భైంసా. సెల్: 9666400634, 9666780983

23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సమ్మర్ సీజన్‌కు బుకింగ్స్ ప్రారంభమైనవి
Green Gold
Ks 6300
గత 23 సంవత్సరాలుగా మాపై నమ్మకంతో మమ్మల్ని ఆదరిస్తున్న జిల్లా ప్రజలకు మరియు రైతులకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
Kuluvinder Singh 98480 24817
Prop: Gurpreet Singh (BITTU) 98480 71817 Email:gurpreetsingh6132@gmail.com
AJIT AGRICULTURAL WORKS
Dharmaram (B), Hyderabad Road, Nizamabad.
Specialist: All Agricultural Impliments
Manufacturers: Harvester Combine Ajit 8300
Deals in: K.S. Green Gold Tractor Driven Harvester Combine & Rotavator